క్లుప్తంగా

బస్సు యాత్ర విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు


మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రను విజయవంతం చేసిన వారందరికీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞుడనై ఉంటానన్నారు. ఉరకలెత్తే ఉత్సాహంతో బస్సు యాత్రలో పాల్గొన్న మీ అభిమానం చూస్తుంటే కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్రంలో గెలిచే మొట్టమొదటి సీటు కదిరి కావాలని, ఈ సీటును సీఎం జగనన్నకు మొదటి బహుమతిగా అందించాలని కోరుతున్నామన్నారు.

ఆలోచించి ఓటు వేయండి


ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: ప్రజలకు ఎవరు మంచి చేస్తున్నారో ఆలోచించి ఓటు వేయాలని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయ సమీపంలోనూ, జగనన్న లేవుట్‌ల్లోనూ, ఇందిరమ్మ కాలనీల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీకి ఓటు వేస్తే ఆ పార్టీ నేతలు చెప్పిన వారికే పథకాలు అందుతాయన్నారు. జగన్ పాలనలో కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాది రెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్, యువజన నాయకులు కోటి సురేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, నాయకులు యోగానంద ఆచారి, మందల నారాయణ, సాకే గోపాల్, ఈడిగ కిష్టా, సూరీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దుష్ట కూటమిని నమ్మొద్దు


వణుకువారిపల్లిలో ప్రచారం చేస్తున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

ఓడీచెరువు : టీడీపీ, బీజేపీ, జనసేనల దుష్టకూటమిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని మిట్టపల్లి పంచాయతీ మల్లాపల్లి, వణుకువారిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాజునాయుడు, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ళ కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, జగన్‌మోహన్ చౌదరి, మిట్టపల్లి సర్పంచ్ భర్త మజీద్, మైనారిటీ సెల్ బాబాజాన్, సీనియర్ నాయకులు బయపరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు


ఎన్నికల ప్రచారంలో దుద్దుకుంట అపర్ణరెడ్డి

నల్లమాడ: ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణరెడ్డి సూచించారు. బుధవారం ఆమె పెమనకుంటపల్లి తండా, అరవవాండ్లపల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను గడప గడపకూ వెళ్లి పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్‌నాయక్, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగ కమిటీ జోనల్ ఇన్‌చార్జ్ దుంగావత్ రమేష్‌నాయక్, అంజినాయక్, కుళ్లాయినాయక్, ఎస్టీ విభాగ మండల నాయకులు నారాయణస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

పెనుకొండ: పట్టణంలోని ఆరో వార్డులో గురువారం ఉదయం 7 గంటలకు, 17వ వార్డులో మధ్యాహ్నం 4.30 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరింది.

బాబు కుయుక్తులు.. వృద్ధులకు అవస్థలు

పింఛన్ కోసం సచివాలయాలకు క్యూ

- గంటల తరబడి వేచి చూసి అలసిపోయిన లబ్ధిదారులు
- పింఛన్ అందుకుంటామా లేదా అన్న మానసిక ఆందోళన


బత్తలపల్లి సచివాలయం వద్ద పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

తాడిమర్రి/ తనకల్లు/ కదిరిటౌన్/అమడగూరు/ ఎన్పీకుంట/ బత్తలపల్లి/ ధర్మవరం అర్బన్/ గాండ్లపెంట/ కనగానపల్లి: సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ పండుటాకుల ప్రాణాల మీదకు తెస్తోంది. చంద్రబాబు కుయుక్తుల వల్ల ఎన్నికల వేళ వలంటీర్ల సేవలను నిలుపుదల చేయించడంతో సచివాలయాల వద్ద పంపిణీ చేపట్టాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. తెల్లవారుజామునే తలుపు తట్టి పింఛన్ ఇస్తున్న వలంటీర్లు ఈ నెల నుంచి రారని తెలుసుకున్న లబ్ధిదారులకు పాత రోజులు గుర్తుకొచ్చాయి. తెల్లవారుజామునే లేచిన అవ్వాతాతలు, వితంతు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మకారులు, దీర్ఘకాలిక రోగులు తదితరులు పింఛన్ కోసం వడివడిగా సచివాలయం వద్దకు బయల్దేరారు. కొందరు ఊతకర్ర సాయంతో అడుగు వేయగా.. మరికొందరు సహాయకుల ద్వారా.. ఇంకొందరు స్టాండ్‌లు పట్టుకుని అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకెళ్లారు. పింఛన్ బుక్కులు వరుసలో పెట్టి.. వారంతా ఒక పక్కన ఉండిపోయారు. గంటల తరబడి నిరీక్షించారు. ఓ వైపు 40 డిగ్రీల పైబడి ఎండ.. ఉక్కపోత.. నీరు.. ఆహారం లేక అలమటించిపోయారు. పింఛన్ కోసం అలాగే ఎదురు చూశారు. మధ్యాహ్నం తర్వాత పింఛన్ పంపిణీ ప్రారంభమైంది. తమవంతు వస్తుందా.. పింఛన్ అందుకోవడానికి ఎంత సమయం వేచి చూడాలోనన్న ఆలోచన లబ్ధిదారుల్లో ఆందోళనను పెంచింది. పింఛన్ సొమ్ముతో బతుకు వెళ్లదీస్తున్న అభాగ్యులపై టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయం చేయడం సమంజసం కాదని, వలంటీర్ల సేవలు నిలుపుదల చేయించడం దుర్మార్గమైన చర్య అని.. ఈ పని చేసిన, చేయించిన వారికి పాపం చుట్టుకుంటుందని శాపనార్థాలు పెట్టారు.

పింఛన్ కోసం 20 కి.మీ వెళ్లాల్సిందే

ఎన్పీకుంట మండలం పి.కొత్తపల్లి పంచాయతీ అలుగుంటివారిపల్లిలోని పింఛన్‌దారులకు 20 కిలోమీటర్ల దూరంలో పి.కొత్తపల్లి సచివాలయం ఉంది. గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులు 21 మంది పింఛన్‌దారులు ఉన్నారు. ఇన్నాళ్లూ వలంటీర్ వచ్చి తలుపు తట్టి పింఛన్ ఇచ్చారు. ఈసారి టీడీపీ నేతల నిర్వాకం కారణంగా వలంటీర్లను విధులకు దూరంగా ఉంచడంతో.. పింఛన్ కోసం 20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చింది

తొలిరోజు అంతంతే

బత్తలపల్లి మండలంలో 6,441 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వీరిలో బుధవారం సాయంత్రం ఆరు గంటల వరకు 400 మందికి మాత్రమే సచివాలయాల వద్ద పింఛన్ పంపిణీ చేశారు.

వలంటీర్లను తప్పించడం దుర్మార్గం



చంద్రబాబు రాజకీయ స్వార్థం కోసం మాలాంటి వారికి ఇబ్బందులు కలిగించటం బాగాలేదు. మొన్నటి వరకు వలంటీర్లు ఇంటి దగ్గరకే వచ్చి పింఛన్ అందించేవారు. టీడీపీ నాయకులు రాజకీయ కుట్రలు చేసి ప్రజాసేవ చేసే వలంటీర్లను పక్కకు పెట్టించడం దుర్మార్గం.

– జిల్లయ్య, ఎస్టీ కాలనీ, చెన్నేకొత్తపల్లి

మా ఉసురు తగులుతుంది



మాలాంటి ముసలోళ్లను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొడుకు కన్నా ఎక్కువగా చూసుకుంటున్నారు. వలంటీర్లతో ఇంటి దగ్గరకే పింఛను డబ్బు పంపి మాకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చేశారు. ఇది ఓర్వలేని చంద్రబాబు ఇంటి దగ్గరకు పింఛను డబ్బులు రాకుండా చేశారు. ఇప్పుడు పింఛను డబ్బులు తీసుకోవాలంటే ప్రాణం మీదకు వస్తోంది. ఈ వయస్సులో మండుటెండలో గంటల కొద్దీ నిలబడాలంటే చాలా కష్టంగా ఉంది. మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన చంద్రబాబుకు తప్పకుండా మా ఉసురు తగులుతుంది. – గంగులమ్మ, వృద్ధురాలు, తనకల్లు

ప్రజా సేవ ఏంటో బాబుకు తెలీదు



చంద్రబాబు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు సేవ ఎలా చేయాలో తెలియదు. అన్యాయంగా వలంటీర్లను విధులకు దూరం పెట్టి మాకు ఇబ్బందులు పెట్టాడు. వలంటీర్లు ఒకటో తేదీ వచ్చిందంటే ఎక్కడున్నా మమ్మల్ని వెతికి మరీ పింఛన్ డబ్బులు ఇచ్చి పోయేవాళ్లు. ఈ నెల వలంటీర్ లేక పింఛన్ తీసుకోవడానికి అగచాట్లు పడుతున్నాం. పింఛన్ తీసుకునేవారు చంద్రబాబును క్షమించరు.

– చంద్రశేఖర్‌రెడ్డి, కసముద్రం, అమడగూరు మండలం

ఎంత పని చేశావయ్యా బాబూ..!



జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఠంచన్‌గా ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు చేసిన పనికి పింఛన్ తీసుకునే వాళ్లంతా భయపడుతున్నారు. మాలాంటి వారికి ఇంటికొచ్చి ఎవరు ఇస్తారో తెలియదు. ఎవరిని అడగాలో అర్థం కావడంలేదు. చంద్రబాబుకు ముసలోళ్ల మీద కొంచెం కూడా దయలేదా.. మేము నాలుగు కిలోమీటర్లు వచ్చి పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాం. – విజయభాస్కర్‌రెడ్డి, జ్వాలాపురం, బత్తలపల్లి మండలం

వృద్ధులను కష్టపెట్టడమేంటయ్యా బాబూ?



నేను నడవలేను. చేతిలో స్టిక్ ఉంటేనే ఒక అడుగు వేసేది బరువు. వలంటీర్ పుణ్యమా అని ఇంటి వద్దే పింఛను తీసుకునేవాడిని. ఇప్పుడు చంద్రబాబునాయుడు చేసిన పనికి మేము నడవలేని స్థితిలో కూడా సచివాలయాల వద్దకు రావాల్సి వచ్చింది. వయోవృద్ధులను కష్టపెట్టడం ఏమిటయ్యా చంద్రబాబు? వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దే వలంటీర్లు పింఛన్లు ఇస్తే మీకు ఇబ్బంది ఏముంది చెప్పండి..?

– బషీర్, వికలాంగుడు, పింఛనుదారుడు, ధర్మవరం

అష్టకష్టాలు పడుతూ వచ్చా



నాకు మూడునెలల క్రితం కాలు విరిగింది. కొడుకులాంటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా నా ఇంటికి వలంటీర్‌ను పంపించి తెల్లవారుజామునే పింఛను అందించేవారు. ఇప్పుడు చంద్రబాబు చేసిన రాజకీయానికి ఇలా నడవలేని మాలాంటి వారు బలవుతున్నారు. పింఛను కోసం రావాలని చెబితే అష్టకష్టాలు పడుతూ సచివాలయానికి చేరుకున్నా. మమ్మల్ని ఇలా బాధపెట్టేలా చేస్తున్న చంద్రబాబు నాయుడు ఏమి బాగుపడతాడు? – గౌరమ్మ, ధర్మవరం

ఇబ్బంది పెట్టడం సబబు కాదు



పింఛన్ కోసం మూడు కిలోమీటర్ల దూరంలోని కునుకుంట్ల గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి పడిగాపులు కాశాం. అసలే ఎండాకాలం కావడంతో తిండితిప్పలు మాని తీవ్ర అవస్థలు పడ్డాం. వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేసినపుడు ఎటువంటి ఇబ్బందీ కలగలేదు. చంద్రబాబు కుట్రలు చేసి వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించారు. స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు ఇంతమందిని ఇబ్బంది పెట్టడం సబబు కాదు. – కె.నారాయణమ్మ, రామాపురం, తాడిమర్రి

బాబుకు ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

- ప్రజలకు మేలు జరిగితే ఓర్వలేక కుట్రలు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


పట్టణంలోని 19వ వార్డు ఇన్‌చార్జ్ కేశగాళ్ల కృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 103 కుటుంబాలు

ధర్మవరం: వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి అవ్వాతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగులకు పింఛన్ అందించడాన్ని ఓర్వలేక కుట్రపూరితంగా నిలుపుదల చేయించిన ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ధర్మవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 32వ వార్డు ఇన్‌చార్జ్ చిల్లా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 305 కుటుంబాలు, 19వ వార్డు ఇన్‌చార్జ్ కేశగాళ్ల కృష్ణ ఆధ్వర్యంలో 103కుటుంబాలు చొప్పున మొత్తం 408 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. నిమ్మల నాగభూషణం, వీరాంజనేయులు, జనార్దన్, నాగేంద్ర, యువకుమార్, మన్నీల చలపతి, వెంకటయ్య, రాంబాబు, సుభద్రమ్మ, పార్వతమ్మ, పెద్దన్న, కొండన్న తదితరులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల జగనన్న జనరంజక పాలన సాగించారన్నారు. మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత ఆయనదేనన్నారు. కరోనా వంటి కష్టకాలంలో చేసేందుకు పని లేక అవస్థలు పడుతున్న పేదలకు సంక్షేమ పథకాల లబ్ధిని అందించి ఆదుకున్నారన్నారు. రూ.5వేల కోట్లతో ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపామన్నారు.

చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు చంద్రబాబు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు అందుతున్న పింఛన్లను ఇంటివద్దకు వచ్చి ఇవ్వకూడదని ఈసీకి ఫిర్యాదు చేయించి అడ్డుకున్న చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ప్రజలకు ఏం చేశారో చెప్పలేని దయనీయ స్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇబ్బడి ముబ్బడిగా హామీలు ఇవ్వడం ఆ తర్వాత మోసం చేయడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు. కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ చిల్లా శారద, వార్డు ఇన్‌చార్జ్ చిల్లా భాస్కర్‌రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ కేశగాళ్ల కృష్ణవేణి, వార్డు ఇన్‌చార్జ్ కేశగాళ్ల కృష్ణ, పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, సీనియర్ నాయకులు సానే రాజారెడ్డి, వంట రమేష్, ఉడుముల రాము, చాంద్‌బాషా, గజ్జల శివ, పెద్దిరెడ్డి శ్రీనివాసులు, చింతకాయల నరేష్, కనేకంటి శివారెడ్డి, జింకా రాఘవేంద్ర, తొండమాలరవి, సుబహాన్, కాశీ, ముక్తం మణిదీప్, ముక్తం ఈశ్వరయ్య, తోపుదుర్తి వెంకటరాముడు, తీర్థాల రమణ, అమీర్‌బాషా, చందమూరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొగలిచెట్లపల్లి, చిన్నకోట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గత టీడీపీ పాలనకు.. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడా గమనించి ఓటు వేయాలన్నారు. ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందంటేనే తనను ఆశీర్వదించండని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ ఉదయ్, ఎంపీటీసీ వెంకటశివారెడ్డి, నాయకులు బాబురెడ్డి, నరసింహారెడ్డి, నారాయణస్వామి, ఆదినారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరసింహులు, కాటమయ్య, తొట్టి లచ్చన్న, నారాయణస్వామి, అశోక్, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, ఆదినారాయణ, వెంకటరమణ, నారాయణప్ప, మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రామిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం


వేపకుంటలో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

కనగానపల్లి: రాప్తాడు నియోజకవర్గం నుంచి మరోమారు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని వేపకుంట గ్రామంలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తరఫున పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, వైస్ ఎంపీపీ పద్మావతి, పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, ఎంపీటీసీ క్రిష్టారెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, వైస్ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు నాగముని, భాస్కర్‌రెడ్డి, రామలింగారెడ్డి, పోతన్న, మల్లికార్జున, సోమయ్య, రుక్మిణమ్మ, శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థపై బాబు అక్కసు


మాట్లాడుతున్న సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి

ఎన్పీకుంట: అవ్వాతాతలకు సకాలంలో పింఛన్లు అందకుండా చంద్రబాబు అండ్ కో కుట్ర పన్నారని సింగిల్ విండో అధ్యక్షుడు టి.జగదీశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుకూ నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అయితే చంద్రబాబు అండ్ కో కుటిల రాజకీయాలకు పాల్పడి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్లను విధులకు దూరంగా ఉంచారని మండిపడ్డారు. అధికారం కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుంతంత్రాలు చేసినా వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, మాజీ మండల కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, సి.పుల్లారెడ్డి, అంజిన్‌రెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు


ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న తూంచర్ల వలంటీర్లు


కనగానపల్లి: ప్రజాసేవలకు ఆటంకం కల్గించేలా ప్రతిపక్ష టీడీపీ నాయకులు చేసిన కుట్రలకు నిరసనగా వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని తూంచర్ల గ్రామానికి చెందిన 18 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్దకే వచ్చి వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అనిల్‌కుమార్‌కు అందజేశారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 35 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

ఓడీచెరువు : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు విధులు నిర్వహించకూడదని ఉత్తర్వులు ఇవ్వడాన్ని నిరసిస్తూ తంగేడుకుంట పంచాయతీలో ఆరుగురు, చింతమాని పల్లి పంచాయితీలో 11 మంది, ఓడీచెరువులో ఇద్దరు, కొండకమర్లలో ఒకరు చొప్పున వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను బుధవారం అధికారులకు అందజేశారు.

CHANGE OF NAME

I, YERRMANCHI KAMSALA SREE RAMACHARI (Old Name), C/o Peedavenkatarayappachari Yaramanchi Kamsala, D.No. 3-24, B.K.P. Main Road, Kothacheruvu (Vill, Post & Mandal), Sri Sathya Sai Dist., A.P. PIN-515133. Shall henceforth be known as **SREE RAMACHARI YARAMANCHI KAMSALA**, C/o. Peedavenkatarayappachari Yaramanchi Kamsala, Vide affidavit before notary T.Babajohn Kadiri.

పేదరిక నిర్మూలన జగనన్నతోనే సాధ్యం


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: నవరత్నాల సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచిన సీఎం జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పుట్టపర్తి వైఎస్సార్‌సీపీ కార్యాలయలంలో దాల్ మిల్ సూరి ఆధ్వర్యంలో కొత్తచెరువు చెందిన కొంతమంది టీడీపీ, జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ-వలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ల పంపిణీ ఇంటివద్దకే వెళ్లి పంపిణీ చేయడం ఓర్వలేక చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి అడ్డుకున్నారన్నారు. వారి కుట్రపూరిత రాజకీయాలకు చరమగీతం పాడాలంటే ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రెండోసారి జగన్‌ను సీఎం చేసుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గాజుల చంద్రాయుడు, శంకర్, చలపతి, రాములు, నారాయణప్ప, రఘు, చలపతి, నాగభూషణ, వెంకటరాముడు, శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, నారాయణస్వామి, మహేష్, మురళి, లక్ష్మీనారాయణ, శివకృష్ణ తదితరులు చేరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీసర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, రెడ్డప్ప, మటన్ శంకర్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

పుట్టపర్తి: బుక్కపట్నం జామియా మసీదులో ముస్లింలతో కలసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం గౌరవాధ్యక్షుడు రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మైనార్టీ కన్వీనర్ ఖదీర్ రఫీ, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

27వవార్డు ఇన్‌చార్జ్ దోలా రాజారెడ్డి సస్పెండ్

ధర్మవరం: ధర్మవరం పట్టణంలోని 27వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డోలా రాజారెడ్డిని సస్పెండ్‌చేసినట్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ క్రమశిక్షణకు, విధి విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడంతో సస్పెండ్‌చేశామని పేర్కొంది.

సచివాలయం తనిఖీ

గాండ్లపెంట: రెక్కమాను గ్రామ సచివాలయాన్ని బుధవారం డీఎల్‌డీఓ సూర్యనారాయణ తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించారు. డీఎల్‌డీఓ వెంట ఎంపీడీఓ రామానాయక్ ఉన్నారు.

సోషల్ మీడియా సభ్యుడిపై దాడి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం పాముదుర్తి వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యుడు ముజీబ్‌పై దాడి జరిగింది. సెలూన్ షాపులో కటింగ్ చేయించుకుంటున్న సమయంలో నాగరాజు, మురళి అనే వ్యక్తులు వచ్చి దాడి చేసినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఓడీచెరువు: కొండకమర్ల పంచాయతీ కొండ తిమ్మయ్యగారిపల్లికి చెందిన పూజారి శ్రీరాములు (60) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలేవాండ్ల కొత్తపల్లిలో సన్నాయప్ప(70) తన భార్య పింఛను కోసం రెండు కిలోమీటర్ల దూరంలోని కొండకమర్లకు వెళ్లి తిరిగి వచ్చాక అస్వస్థతకు గురై మృతి చెందాడు. ఈయన కుటుంబాన్ని కూడా కిషన్‌రెడ్డి పరామర్శించి, ధైర్యం చెప్పారు.

కేతిరెడ్డిని గెలిపించండి


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

ధర్మవరం: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ కోరారు. పట్టణంలోని 01వవార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాలలో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు చెలిమి రామకృష్ణమ్మ, శంకర్ తేజ, యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, రమాదేవి, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్న, నాయకులు రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్కర్స్ యూనియన్‌కు ఆర్థికసాయం

తనకల్లు: శ్రీ సత్యసాయి వర్కర్స్ యూనియన్‌కు పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నేత ఎంజీ రెడ్డి రూ. 10 వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని బుధవారం వినోద్, సమరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు

చెన్నేకొత్తపల్లి: ప్యాదిండి సచివాలయం వద్ద బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు